ఉత్తమ సేవలకు పురస్కారాలు

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న శ్రీనివాసరావు, వెంకటరత్నం, భవాని

విశాలాంధ్ర - చింతపల్లి : 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులుగా మండలానికి చెందిన వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు, స్థానిక ఆసుపత్రి హెడ్ నర్స్ వెంకటరత్నం, ల్యాబ్ టెక్నీషియన్ భవానీలు ఎంపికయ్యారు. దీంతో అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.

అడవులను సంరక్షించుకుని... వన్యప్రాణులను కాపాడుకుందాం

జనసేన పార్టీ కార్యదర్శి ఉల్లి సీతారామ్

విశాలాంధ్ర - చింతపల్లి : అడవులను సంరక్షించుకుని వన్యప్రాణులను కాపాడు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్ అన్నారు. గ్రీన్ ఫీల్డ్ 516 హైవే రహదారి విస్తరణ పనులు జరుగుతున్న ప్రధాన రహదారి మడిగుంట గ్రామ సమీపంలో హైవే పక్కన వాహన ప్రమాదం లో చిరుత పిల్ల మృత్యువాత పడింది. వేసవి ప్రారంభానికి ముందు, శీతాకాలం చివరి మాసాల్లో తమ ఆవాస ప్రాంతాలను విడిచి నీటి సౌకర్యం వున్న ప్రాంతాలను ఎంచుకుంటుంది. ఇది వాటి జీవన మనుగడకు ముడిపడి ఉన్న జీవన చక్రం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు, ప్రజలు వన్య ప్రాణుల సంరక్షణ ఆవశ్యకతను గుర్తించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ 516 హైవే దట్టమైన అడవి ప్రాంతం గుండా సాగుతోందన్నారు. ఓక్కప్పటికంటే ప్రస్తుతం మన్య ప్రాంతంలోనూ వాహనాల రద్దీ పెరిగిందన్నారు. మూగజీవాలు రహదారి దాటే సమయంలో వేగంతో వెళ్ళే వాహనాలు ఢీకొని అవి మృత్యువాత పడుతున్నాయి. హైవే, ఇతర రహదారి మార్గాలలో జంతువుల సంచార మార్గాలను గుర్తించి అటవీ శాఖాధికారులు అక్కడ భారత ప్రభుత్వ వన్య ప్రాణుల సంరక్షణ చట్టాలు, వేటాడిచంపిన అమలు చేసే శిక్షలు, వాటి సంరక్షణ బాధ్యతలు తెలియజేసేలా బోర్డ్ లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అటవీ సంరక్షణ శాఖ మంత్రి గానూ ఉండడం వలన వన్య ప్రాణుల సంరక్షణ బాధ్యత తమపై ఉందన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు చేసే గుత్తేదారులు వాహనాల వేగ నియంత్రణకు సంబంధించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా : ఝాన్సీరాణి

విశాలాంధ్ర - చింతపల్లి : వ్యక్తిగత కారణాలతో పంచాయతీ వార్డు సభ్యురాలి పదవికి రాజీనామా చేస్తున్నట్లు స్థానిక గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యురాలు రీమల ఝాన్సీరాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వలన 4వ వార్డు సభ్యురాలి పదవికి శనివారం రాజీనామా చేయడం జరిగిందనీ, రాజీనామా పత్రాన్ని తన తండ్రి, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు తో కలసి మండల అభివృద్ధి అధికారి యు.ఎస్. వీ శ్రీనివాసరావుకు అందజేయడం జరిగిందన్నారు. రాజీనామాను మండల అభివృధి అధికారి ఆమోదించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : జాతీయ ఓటరు దినోత్సవంను రాజవొమ్మంగిలో ఘనంగా నిర్వహించారు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులతో ప్రధాన రహదారిగుండా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఓటును నమ్ముకో? అమ్ముకోకు, విజ్ఞతతో ఎన్నుకో? విజ్ఞాన వంతులను ఎన్నుకో అంటూ నినాదాలు చేశారు. అనంతరం అల్లూరి కూడలివద్ద బారి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, తెలుగుదేశం మండలా ధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనవాసి కళ్యాణ్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి లోని కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం (గిరిజన సంస్థ) విశాఖపట్నం. డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐవి వి ప్రసాద్ పర్యవేక్షణలో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి వచ్చే రోగులకు మోకాలు, కీళ్ల నొప్పులకు వివిధ రకాల వ్యాధులకు అవసరమైన వారికి ఆపరేషన్లు మందులు ఉచితంగా ఇవ్వబడుననీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చు కొని ఆరోగ్యవంతంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వివరాలకు ఐ వి వి ప్రసాద్ రేఖపల్లి సెల్ నెంబర్ 79 8110 36 18 ను సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్రా దుర్గారావు, కామేశ్వరి, మాధవరావు రాజారావు రవి పాల్గొన్నారు.

లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - చింతపల్లి : ద్విచక్ర వాహన దారులు లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెంకటేశ్వం రావు అన్నారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ద్విచక్ర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైసెన్సులు లేని ద్విచక్ర వాహనదారులపై పది కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్సులు కలిగి ఉండాలని, అదే క్రమంలో తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రానివ్వం : సర్పంచ్ పుష్పలత, డీఈ కరుణ

విశాలాంధ్ర - చింతపల్లి : రానున్న వేసవిలో నీటి ఎద్దడి రానివ్వబోమని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, గ్రామీణ నీటి పారుదల శాఖ డిఈ కరుణ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉప సర్పంచ్ షేక్ నూరు బాబు, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధార లక్ష్మి, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ కళ్యాణ్ లతో కలిసి గ్రామంలో కలియ తిరిగిన వారు పలు వీధులలో పైపులైన్ల లీకేజీని పరిశీలించారు. అదే క్రమంలో అధికారులు గుత్తేదారుల ప్రమేయం లేకుండా ఏర్పాటు చేసుకున్న పైప్ లైన్ల ను తనిఖీ చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, గుత్తేదారుల ప్రమేయం లేకుండా ఇష్టా రీతిన పైపులైన్లు ఏర్పాటు చేసుకుంటుండడం వలననే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఈ సందర్భంగా వారు గ్రహించారు. అటువంటి పైప్ లైన్ లను గుర్తించి అవసరమైన చోట మాత్రమే పైపులైన్లను ఏర్పాటు చేసేందుకు పంచాయతీ, గ్రామీణ నీటిపారుదల శాఖ లు సమన్వయంతో పనిచేసి రాబోవు వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సంకల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ సమస్య పరిష్కారం కావాలన్నా ప్రజల సహకారం అవసరం అన్నారు. అటువంటి ప్రజలే పైపు లైన్ లను రహస్యంగా ఏర్పాటు చేసుకోవడం వలన స్థానికంగా నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ఎంత చేసినా ఇంకొంత అనే విధంగా చింతపల్లిలో నీటి సమస్య తయారయిందన్నారు. ఇటువంటి పరిస్థితులను అధిగమించి రాబోవు వేసవి కాలానికి నీటి సమస్య నిర్మూలనకు గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తాయని ఈ సందర్భంగా వారు వివరించారు.

5వ రోజు ఏకలవ్య పాఠశాల స్థలదాతల ఆందోళన నిరసన

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : దుంబ్రిగూడ మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న ఏకలవ్య పాఠశాల భూ బాధితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో గత ఐదు రోజులుగా పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల నిరసనలతో ఆందోళన భూ బాధితులు చేస్తున్నారు. బాధితులు ఆందోళన నిరసనలు చేపడుతూ ఐదు రోజులు కావస్తున్న అధికార యంత్రాంగం ఎటువంటి పరిష్కార మార్గానికి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని భూబాధితులు ఆరోపిస్తున్నారు. సోమవారం భూ బాధితులు చేపడుతున్న నిరసన శిబిరంలో మండలంలోని గల ప్రజా ప్రతినిధులు మద్దతుని పలికి నిరసన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు ఇచ్చి ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలంటే అధికాంత యంత్రాంగం మాత్రం ఎందుకు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందో అర్థం కావటం లేదని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏకలవ్య పాఠశాల నిర్వహణ అరకు వేలిలో కొనసాగు తున్నప్పటికీ పాఠశాల నిర్మాణం దుంబ్రి గూడ మండల కేంద్రంలోని జరుగుతుందన్నది జగమెరిగిన సత్యమని చెప్పారు. ఇక్కడి మండల కేంద్రంలో గల పాఠశాల నిర్మాణానికి స్థలమిచ్చిన బాధితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పాఠశాలలో కల్పించకుండా వేరే ప్రాంతం వారికి ఉపాధి ఉద్యోగాలు కల్పించడం పై అధికారుల నిర్లక్ష్య ధోరణి తేటతెల్లమవుతుందని ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తక్షణమే పాఠశాల నిర్మాణానికి పట్టా భూములు ఇచ్చిన గిరిజనులకు న్యాయం చేకూర్చాలని లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ స్టేట్ కమిటీ మెంబర్ %జూ%.చిన స్వామి బి కె నాయుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే పరశురాం, తూటంగి ఎంపిటిసి రామారావు, ఆ పార్టీ నాయకులు రామనాయుడు, తుమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి తహసీల్దార్‌కి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి తహసిల్దార్ అల్లు సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు,ఆయన మండలంలో ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సుల నిర్వహణ,పిసా చట్టాల గ్రామ సభల ఏర్పాటు,భూ సమస్యల పరిష్కరణ,హైహె నిర్మాణంలో కీలక పాత్ర వంటి విషయాలు పరిగణనలోకి తీసుకొని ఈ ప్రశంసా పత్రం అందజేసినట్టు రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

వికలాంగునికి ట్రై సైకిల్‌ను మంజూరు

విశాలాంధ్ర - పార్వతీపురం/ బెలగాం : జిల్లా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ఎంతో మంది లబ్ధిపొందుతున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈకార్యక్రమంలో సీతానగరం మండలం కోటసీతారాంపురం గ్రామానికి చెందిన సీతారాములు (80సం.లు) , తాను వికలాంగుడునని, నడవలేనందున తనకు ట్రై సైకిల్‌నుమంజూరు చేయాలని కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. అర్జీదారుని సమస్యను సావధానంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే ట్రైసైకిల్‌ను మంజూరు చేసి, లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమశాఖ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పయనించిన జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలో సాగు నీటి వనరైన గుమ్మి డిగెడ్డ, పలు గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను తెలుసు కునేందుకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరిలు ద్విచక్ర వాహనంపై సోమవారం నాడు అధికారులతో కలిసి వెళ్లారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వాగులు వంకలు దాటి కొంత దూరం నడిచి కూడా వెళ్లారు.

విజయనగరం ఈపీఎఫ్ ఆఫీస్ వారు ప్రజల వద్దకు పీఎఫ్ కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : స్థానిక బెలగాం శివారులో ఉన్న శ్రీజన్ గ్లోబల్ స్కూల్ లో విజయనగరం ఇపిఎఫ్ ఆఫీస్ వారు ప్రజల వద్దకు పిఎఫ్ మరియు సెకండ్ యానివర్సరీ కార్యక్రమాన్ని నోడల్ అధికారి కె.దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి దుర్గారావు, సీనియర్ అసిస్టెంట్ మురళీధర్ సాహు మాట్లాడుతూ సంస్థ యొక్క యజ మానులు, ప్రతినిధులు పిఎఫ్ చందా దారులు, కార్మికులు సంఘ నాయకులు, పింఛను దారులకు వారి యొక్క భవిష్యనిధికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. అలాగే యుఎఎన్ యాక్టివేషన్, కెవైసీ అప్డేషన్, ఒక ఎకౌంటు నుండి ఇంకొక ఎకౌంటుకు పిఎఫ్ ట్రాన్స్ఫర్ ఏవిధంగా చేయాలో కూలంకుశంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీజన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సంస్థ యజమానులు, ప్రతినిధులు పిఎఫ్ చందాదారులు, కార్మికులు సంఘ నాయకులు, పింఛనుదారులు, పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

తోలెళ్ళఉత్సవంతో ప్రారంభమైన శంబర పోలమాంబతల్లి జాతర

- మొదటిరోజు దర్శించుకున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- రాష్ట్ర గిరిజన పండుగుగా శంబర పోలమాంబ తల్లి

విశాలాంధ్ర - మక్కువ/పార్వతీపురం : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే శంబర పోలమాంబ తల్లి జాతర సోమవారం తోలేళ్ల ఉత్సవంతో ప్రారంభమైనది. సోమ, మంగళ బుధవారంలలో మూడు రోజుల పాటు శంబర పోలమాంబ జాతర జరుగుతుంది. సోమవారంనాడు తోలెళ్ళ ఉత్సవం, మంగళవారం సిరిమాను ఉత్సవం, బుధవారంనాడు అనుపోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ సోమవారం ఉదయాన కుటుంబ సమేతంగా పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, దేవాదయశాఖ అధికారులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికారు. పోలమాంబ తల్లి ఆలయంలో కలెక్టర్ దంపతులు పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు సాంప్రదాయక రీతిలో పూజాకార్యక్రమాలు జిల్లా కలెక్టర్ దంపతులు నిర్వహించారు. అనంతరం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగనే సంగతి తెలిసిందే.తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్ల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన అన్నారు. పారిశుద్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా నిర్వహించాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద సురక్షిత చర్యలు పట్ల దృష్టి సారించాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి నారాయణరావు, ఈఓ సూర్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం మండల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర - వీరఘట్టం : పరిషత్ కార్యాలయం నందు గ్రీవెన్స్ కార్యక్రమం మరియు మండల సమీక్షా సమావేశం నందు పాల్గొన్న పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక. జయ కృష్ణ మండల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటిసరఫరా విభాగం, ఉద్యానవన శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్, వ్యవసాయ శాఖ సమీక్షించారు. అధికారులకు తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మరియు తోటపల్లి ప్రాజెక్టు మాజీ చైర్మన్ నిమ్మక పాండు రంగ, వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, వీరఘట్టం టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఉన్నారు.

మండలంలో కొనసాగుతున్న పశు ఆరోగ్య వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - జియమ్మవలస : మండలం లోని పెదబుడ్డిడి పంచాయతీ పరిధిలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య వైద్య శిభిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ రేవల్ల తిరుపతిరావు ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పశుపోశకులు సద్వినియోగం చేసుకోవాలని పాడి సంపద పసుపుసకుల జీవనోపాధికి ఎంతో మేలు కల్పిస్తుందని ఆదాయ వనరులను కూడా అందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ నందివాడ ముని కుమార్ బాబు మాట్లాడుతూ పశువులకు గొర్రెలకు మేకలకు వచ్చే వ్యాదులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని దీనికోసం నా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, అంతేకాకుండా పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు గాను పశుగ్రాసం విత్తనాలు హేమా సౌకర్యం మొదలైన సేవలు అందించడం కోసం మా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగి సీమల బాబు పూర్ణ కేశవరావు నాయుడు తెలుగు రైతు అధ్యక్షులు గుర్రాన శ్రీరామ్మూర్తి నాయుడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కర్రి రాజేంద్ర నాయుడు, రేవల్ల సూరిబాబు, పాసినిబిల్లి సుభాకరరావు, కర్రి పకీరునాయుడు, బోను నారాయణరావు, పొగిరి గోవిందరావు సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ మండంగి ఈశ్వరరావు, ఆర్నిపల్లి శ్రీధర్, మరిశర్ల ఝాన్సీ, మండంగి రవికుమార్, మీసాల శ్రావణ్ కుమార్, బిడ్డిక రాజేష్, బంకపల్లి మణికంత, పువ్వల ఈశ్వరరావు, గులుపూరు నవ్య, తోయక బలరాం, మండంకి కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌ను పునరుద్దరించాలి : సీపీఐ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్/బెలగాం : ఎస్సీ కార్పొరేషన్‌ను మరల వునరుద్ధరించి, ఎస్సీ యువతకు రుణాలు మంజూరు చేయాలనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత కి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, దళిత సంఘం జిల్లా నాయుకులు సత్య ప్రకాష్‌తో కలిసి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన ముందు పరిపాలించిన ప్రభుత్వాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి దళిత యువతకు స్వయంఉపాధి కల్పించారని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దళితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని దాని ఫలితముగా డిగ్రీ చదువుకున్న దళిత యువత రోజు కూలీలుగా బ్రతుకుతున్నారన్నారు. ప్రస్తుతానికి చదువుకున్న దళిత యువత లక్ష లాదిగా నిరుద్యోగులుగా కాలయాపన చేస్తూన్నారని, 21వ శతాబ్ది కాలములో కుల వివక్ష, అంటరానితనము కొనసాగుతున్నదనిదీనిని అరికట్టే విదముగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి దళిత వీధిలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఎస్సీ ఎట్రాసిటీ యాక్టు ను పక్కద్బెందిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను భవిష్యత్తులో దళితులందర్నీ సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయుకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనకు వచ్చిన 9 ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు డి.సి.ఆర్.బి. హెచ్‌సి పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను వాడుకలోకి తేవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలో గతంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను వాడుకలోకి తేవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం, సిఐటీయు జిల్లా రెవెన్యూ అధికారి హేమలతకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు పాకల సన్యాసిరావు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలోని 27,29 వార్డుల సచివాలయాల్లో పని చేయని ప్రభుత్వ ఆదార్ కేంద్రాలు పనిచేయడం లేదన్నారు. దీని కారణంగా పురప్రజలు, విద్యార్థిని, విద్యార్థులుతమ ఆధార్ కార్డులలో దొర్లిన తప్పులను సరి చేసుకొనుటకు, ఫోన్ నెంబర్ లింకింగ్ నవజాత శిశువులు కొత్తగా ఆధార్ కార్డు నమోదు సేవలు నిమిత్తం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వ ఆధార్ కేంద్రాలు పనిచేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

అంగన్వాడీలకు మెడికల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ప్రాజెక్ట్ పరిదిలోని కురుపాం, జియ్యమ్మవలస మండలాల్లో 316 అంగన్వాడి కేంద్రాలు కు ప్రాజెక్టు అధికారిణి కె.విజయగౌరీ చేతులు మీదుగా మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్ర పిల్లలకు గర్భినీలు, బాలింతలకు ప్రథమ చికిత్స అందించే వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కిట్లు ను రూపొందించి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీటి కాలువలు నిర్మించండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణంలో మురుగునీటి కాలువలు నిర్మించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, వైయస్సార్సీపి నాయకులు ఆకుల శ్రీనివాసరావు కోరారు.సోమవారం మున్సిపాలిటీలోని గ్రీవెన్స్‌లో మేనేజర్ జి.లక్ష్మికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 22, 23 వార్డులలో గల దేవి నగర్, నెహ్రూ కాలనీ, బాపూజీ కాలనీ ప్రాంతాలలో మురుగునీటి కాలువలు శిథిలావస్థకు చేరడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని దీని కారణంగా దోమలు వ్యాప్తి చెంది స్థానికులు రోగాలబారిన పడుతున్నారన్నారు. ఈ రెండు వార్డులలో కాలువల నిర్మాణానికి టెండర్లు పిలిచినప్పటికీ పనులు పూర్తి స్థాయిలో జరగక మధ్యలో నిర్మాణాలు నిలిచి పోయాయని స్థానిక శాసన సభ్యులు, మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని పునరాలోచన చేసి మరలా టెండర్లు పిలిచి ఈ ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, కాలువలు నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

భూసార పరీక్షల ఆధారంగా సత్ఫలితాలు సాధ్యం

ఉద్యాన శాఖ రీసెర్చ్ సైంటిస్ట్ బిందు

విశాలాంధ్ర - చింతపల్లి : భూసార పరీక్షలను ఆధారంగా చేసుకుని, సాగుకు అవసరమైన పోషకాలు అందిస్తే సత్ఫలితాలు సాధించవచ్చని ఉద్యాన శాఖ రిసెర్చ్ సైంటిస్ట్ చెట్టి బిందు అన్నారు. ఈ మిర్చి 2.0 ప్రాజెక్టులో భాగంగా చింతపల్లి ఉద్యానశాఖ రిసెర్చ్ స్టేషన్ లో డిజిటల్ గ్రీన్, ఉద్యానశాఖల ఆధ్వర్యంలో పంచాయతీ హార్టికల్చర్, వ్యవసాయ అసిస్టెంట్లకు పసుపు, మట్టి పరీక్షా విధానాలపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మట్టి పరీక్షల వల్ల నాణ్యత తెలుస్తుందన్నారు. వీటిలో లోపాలుంటే.. వాటిని రైతులు సరిచేయాల్సిన అసరం ఉందన్నారు. ఉద్యానశాఖ అధికారి వరకర్త మాట్లాడుతూ పసుపు ఉత్పత్తిని మార్కెటింగ్ చేసేందుకు పరీక్షలు ఎంతో దోహద వడతాయన్నారు. అదేవిధంగా జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పసుపు నాణ్యత నిర్ధారణ ప్రయోగశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ గ్రీన్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన ధరలను పొందేందుకు ఫిబ్రవరిలో ప్రత్యేక పసుపు కొనుగోలు - అమ్మకందారుల సమావేశం నిర్వహించే ప్రణాళికలను ప్రకటించారు. మార్కెట్లో మెరుగైన అవకాశాలను పొందేందుకు ముందుగా కర్కుమిన్ విలువలను ఈ ప్రయోగశాలలో పరీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాలకు చెందిన పంచాయతీ హార్టికల్చర్, వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సినిమానోత్సవ సంబరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లు

నేడే పోలమాంబతల్లి సిరిమానోత్సవ సంబరం

విశాలాంధ్ర - పార్వతీపురం/ మక్కువ : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కొంగుబంగారం, శ్రీశ్రీశ్రీపోలమాంబ జాతరలో అత్యంత కీలకమైన సిరిమాలు సంబరం నేడు మంగళ వారం జరగనున్న దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్ తెలిపారు. సోమవారంనాడు శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలీస్ అధికారులతో పోలీసు సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. డిఐజి గోపినాథ్ జెట్టి,జిల్లాఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఆదేశాలు, సూచనలతో పాటు రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచనలతోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అడుగడుగునా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సివిల్ ,పోలీసు సిబ్బంది పర్యవేక్షణలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిరిమాను సంబరం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిరిమాను మూడుసార్లు తిరిగేసమయంలో ప్రత్యేక రోప్ పార్టీ ఉంటుందని, లోపలకి ఎవరికీ అనుమతించడం జరగదన్నారు. పోలమాంబతల్లి ప్రధాన గుడి వద్ద పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని పలు జిల్లాలనుండే కాక వివిధ రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నందున ఆలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించి ఆంక్షలను కూడా వాహనదారులు తప్పనిసరిగా పాటించేలా పోలీస్ యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద కూడా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలను రూటు మళ్ళించే అంశాలను ప్రజలకు తెలిసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఘటాల ఊరేగింపులోను, సినిమానోత్సవ సంబరం లోను తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 700 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకొండ డిఎస్పి రాంబాబు, ఏఆర్ డి ఎస్పీ థామస్ రెడ్డి, సీఐలు, ఎస్ఐరామకృష్ణ అప్పలనాయుడు నరసింహమూర్తి సురేష్ అప్పలనాయుడు ఎంవి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిగా సబ్ కలెక్టర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సుష్మా

విశాలాంధ్ర - పార్వతీపురం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దబ్బిరు సుష్మా పట్నాయక్ ను ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఏ .శ్యాం ప్రసాద్ ఎంపికచేశారు. ఆమెకు ఆదివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవం నాడు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ ఐటిడిఎపిఓ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లారెవెన్యూఅధికారి కె హేమలత, జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్ లు పాల్గొన్నారు. సుష్మా పట్నాయక్ ను సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

గ్రీవెన్స్, మండల సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - వీరఘట్టం : వీరఘట్టం మండల పరిషత్ కార్యాలయం నందు గ్రీవెన్స్ కార్యక్రమం పాలకొండ మండల నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ మరియు ఎండిఓ బి.వెంకటరమణ పాల్గొన్నారు ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఉద్యాన వన శాఖ, రెవెన్యూ శాఖ విద్యుత్ వ్యవసాయ శాఖ మరియు ఉపాధి హామీ పనులపై సమీక్షించారు అధికారులకు శాసనసభ్యులు తగు సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మరియు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ వీరఘట్టం టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ టిడిపి నాయకులు బల్ల హరిబాబు సీనియర్ నాయకులు మరియు తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ ప్రతినిధి పొదిలి కృష్ణమూర్తి నాయుడు మండల కోటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు మరియు ఏపీవో జి సత్యం నాయుడు మండల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు అలజంగి

విశాలాంధ్ర - పార్వతీపురం : మండలంలోని బల్లకృష్ణాపురం గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు ఇటీవల ఆకస్మిక మరణం చెందిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సోమవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి ఇటీవల కాలంలో స్వర్గస్తులైన వైసిపి కార్యకర్తలు కొల్లు రాములు, అక్కేన సత్యనారాయణ, నడిమింటి నీలిమ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. గుంట్రెడ్డి తవిటి నాయుడు అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. తాను అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగినది. అలానే మరో సీనియర్ కార్యకర్త నడిమింటి గౌర్నాయుడు కిడ్నీ సంబంధిత దీర్ఘకాలిక సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని పరామర్శించి మెరుగైన వైద్యం కొరకు ఉద్దానం కిడ్నీ హాస్పిటల్ లో జాయిన్ అయితే సమస్య నుంచి త్వరగా తేరుకునే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, జెడ్పిటిసి మామిడి బాబ్జి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, మాజీ సిడిసి చైర్మన్ నడిమింటి రామకృష్ణ, సీనియర్ నాయకులు ఆర్వి ప్రసాద్, గ్రామ సర్పంచ్ బల్ల జగన్నాథంతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో కోరుకొండలో బర్త్

వెయిటింగ్ హాల్

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని మారుమూల పంచాయతీ అయినా బలపం పంచాయతీ కోరుకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరుకొండ గ్రామంలో గర్భిణీల వసతి (బర్త్ వెయిటింగ్ హాల్) గృహ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆ పంచాయతీ సర్పంచ్ కె రమేష్ నాయుడు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 35 లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించనున్న బర్త్ వెయిటింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణం వలన బలపం పంచాయతీలోని పలు గ్రామాల గర్భిణీలకే, గాక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిగిలిన గ్రామాల గిరి గర్భిణీలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు. బి. బాబురావు పిసా కమిటీ ప్రెసిడెంట్ వీరయ్య దొర, సెక్రటరీ మొండిపల్లి పరమేష్, సెక్రటరీ

రెపరెపలాడిన మువ్వన్నెల జెండ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి ప్రభుత్వ కార్యాల యాలలో, పాఠశాలలో మువ్వన్నెల జెండ రెపరేపలాడింది, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ తమ కార్యాలయంలో జెండా ఎగురవేయగా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిడిఓ యాదగిరి స్వరావు జెండాను ఎగురవేశారు,మండలంలో ఉన్న పాఠశాలలో ఆయా హెచ్ఎంలు జెండాను ఎగుర వేసి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ఆవశ్యకతను తెలియజేసారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతో, ఎంపిటిసిలు గంగదుర్గ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ పథకాలు గిరిజనులు సద్వినియోగ పరుచుకోవాలి : ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - సీతంపేట : ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడిన ట్రైకార్ పథకాలు గిరిజనులు సద్వినియోగపరచుకోవాలని ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన సీతంపేట ఐటిడిఏలో పర్యటించారు. ఈ సందర్భంగా సీతంపేట మండలంలోని బిల్లమడ మరియు మోహన్ కాలనీ గ్రామాల్లో పర్యటించి మారిషస్ పైనాపిల్ రకం పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజన రైతులతో మాట్లాడుతూ మారిషస్ పైనాపిల్ రకం పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విధంగా ఈ పంటల ద్వారా రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని అన్నారు. పంట యొక్క సాగు విధానాన్ని రైతులకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సోలార్ త్రాగునీటి ట్యాంకు సౌకర్యం కల్పించాలని కోరగా, దానిని మంజూరు చేయుటకు చర్యలు తీసుకొంటామని అన్నారు. కొండచీపుర్లను మార్కెటింగ్ చేయుటకు ఐటీడీఏ ద్వారా ఓపెన్ మార్కెట్ సౌకర్యం కల్పించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పులిపుట్టి గ్రామంలోని గోకులం షెడ్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా నిర్మించిన ఈ గోకులం షెడ్డుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గోకులం నిర్మాణానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

అనంతరం హడ్డుబంగి ఆశ్రమ బాలికల పాఠశాలను పరిశీలించి, 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. బాగా చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు.అనంతరం సీతంపేట, ఐటిడిఏ ద్వారా సీతంపేట వైటిసిలో నిర్వహించబడుతున్న గర్భిణీల వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అక్కడ అందుతున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుగూడ జలపాతాన్ని, ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కును పరిశీలించి, పర్యాటక అందాలను తిలకించారు. అడ్వెంచర్ పార్కులో 5 డి థియేటర్లో సినిమా చూసి అద్భుతంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా పార్కులో మత్స్య శాఖ ద్వారా చేప పిల్లలను విడిచిపెట్టారు.ఐటిడిఏలో సెక్టోరియల్ అధికారులతో ప్రాజెక్ట్ అధికారి సమక్షంలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతంపేట, ఐటిడిఎ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పథకాల గూర్చి వివరించారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతిని తెలియజేశారు. నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పెండింగులో ఉన్న అటవీ పట్టాల పంపిణీని పూర్తి చేస్తామని అన్నారు. రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకొంటున్నామని వివరించారు.అనంతరం ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరైన పథకాలు గిరిజనులకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గోకులం నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైటీసీల్లో శిక్షణలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబం సోలార్ విద్యుత్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హార్టికల్చర్ కి సంబంధించిన పంటలను పై గిరిజనులకు ఎక్కువ అవగాహన ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదాయం ఎక్కువగా వచ్చే పంటలపై దృష్టి సారించాలని అన్నారు. అటవీ పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ డైరెక్టర్లు కె. కృష్ణారావు, పప్పల లావణ్య, ఐటిడిఎ అధికారులు ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పీహెచ్ వో వెంకట గణేష్, ఏవో సునీల్, పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడీలు సంతోష్, గోపికృష్ణ, ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరిరావు, వెలుగు డీపియం రమణ, ఏటీడబ్ల్యూవో మంగవేణి ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ గమనానికి స్వాగతం పలుకుతున్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : అరకు నియోజవర్గం వైసీపీ పార్టీ బలోపేత నాయకుడు నిరంతరం ప్రజల ఆశీస్సులతో నడిచే మాజీ ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణా ఇటీవల కాలంలో అమెరికాలో ఉంటూ ఈనెల 30న స్వదేశీ గమనానికి విచ్చేస్తున్న ప్రజా నాయకుడికి ఘనస్వాగతం పలుకుతున్నట్లు స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, మండలంలో గల 18 పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి కుటుంబ సభ్యులు స్వాగతానికి సంసిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అరకు నియోజకవర్గం వర్గాల ప్రజల యోగి క్షేమాలను నిరంతరం శ్రమించే మాజీ ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ ఈనెల 30న స్వదేశానికి విచ్చేస్తున్నారని వారు చెప్పారు. గిరిజన ప్రధానాయకుడైన మాజీ ఎమ్మెల్యే పాల్గుణ కు స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తరలిరావాలని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ జిల్లా అడ్వైజర్ మురళి పట్నాయక్, వైసిపి మండల సీనియర్ నాయకులు కృష్ణారావు, సింహాచలం, అశోక్ కుమార్, సర్పంచులు వెంకట్రావు నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ జగునాయుడు, ఎంపీటీసీ సభ్యులు రామారావు మాజీ జెడ్పిటిసి శ్రీరాములు నాయకులు అశోక్ దాసు నరేష్ తుమ్మాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి ట్రస్టు సభ్యుడు బాలయ్యకు కేర్ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం

ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె.బి పడాల్

విశాలాంధ్ర - చింతపల్లి : ఈనెల 21న అంతర్ల గ్రామంలో జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు కొర్ర బాలయ్య కు కేర్ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం చేయిస్తున్నట్లు ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బాలం పడాల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ సభ్యుడు బాలయ్య సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న టీ దుకాణంలో టీ త్రాగి ట్రస్ట్ వద్దకు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై మల్లవరం గ్రామానికి చెందిన గిరిజన యువకులు గూడెం కొత్తవీధి వైపు వెళ్తూ అంతర్ల వద్ద బాలయ్యను ద్విచక్రవాహంతో బలంగా ఢీకొన్న విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ఈ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన బాలయ్య గూడెం కొత్తవీధి మండలం పనసపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అని, ఆదివాసి ట్రస్టు సభ్యుడుగా ఉన్నాడన్నారు. ఆయనకు ప్రమాదం చోటు చేసుకోవడం బాధాకరం అన్నారు. ఆయనకు ఆదివాసి ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. విశాఖపట్నం కేర్ ఆసుపత్రి (కార్పొరేట్ వైద్యం) లో జాయిన్ చేసి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. రెండు కాళ్లు కోల్పోయి దాదాపు శరీరంలో అనేక గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలయ్యకు ఆదివాసి ట్రస్ట్ అండగా ఉండడమే గాక ఆర్థిక సహాయంగా ఉంటుందని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్ అన్నారు. ఇటీవల కాలంలో ఏజెన్సీలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటు న్నాయని, లైసెన్స్ లేనివారు, వాహన నియంత్రణ పాటించని వారు ద్విచక్ర వాహనాలు నడుపుతుండడం వలన ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుందాం

ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలం పడాల్

విశాలాంధ్ర - చింతపల్లి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా మన్య ప్రాంత సమస్యలన్నింటినీ పరిష్కరించుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్ అన్నారు. ఆదివారం నాడు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జి.మాడుగుల మండలం నుర్మతి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ బాలం పడాల్‌కు ఆ ప్రాంత ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు. అంతటి మహనీయుని ఆశీస్సులు మన్య ప్రాంతంలో ప్రతి ఒక్కరిపై ఉన్నాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఉన్న బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పునికి పుచ్చుకోవాలని అన్నారు. ఆయన నిలువెత్తు విగ్రహం సాక్షిగా మన్య ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించుకునేందుకు సమిష్టిగా కృషి చేద్దామని ఈ సందర్భంగా స్థానిక గిరిజనులు, ఆదివాసి సభ్యులకు ఆయన వివరించారు.

ఉత్తమ అధికారిగా డీసీఆర్ బిహెచ్‌సీ తాతబాబునాయుడు

విశాలాంధ్ర - పార్వతీపురం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని డిసిఆర్‌బిహెచ్‌సిగా పనిచేస్తున్న ఉడమల తాతబాబు నాయుడును ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఎంపికచేశారు. ఆదివారంనాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈకార్యకమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ ఐటిడిఎపిఓ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లారెవెన్యూఅధికారి కె.హేమలత, జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్ లు పాల్గొన్నారు. తాతబాబునాయుడును జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఉత్తమ అధికారిగా ఎస్పీ కార్యాలయ పీఆర్ ఓ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పార్వతీపురం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో పిఆర్ఓగా పనిచేస్తున్న రాంబార్కీ శ్రీనివాసరావు(పోలీస్ కానిస్టేబుల్) ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఏ .శ్యాం ప్రసాద్ ఎంపికచేశారు. ఆదివారంనాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ ఐటిడిఎపిఓ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లారెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్‌లు పాల్గొన్నారు. శ్రీనివాసరావును జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం నేటి విద్యార్థుల కర్తవ్యం

విశాలాంధ్ర - సీతంపేట : మండలం కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం నేటి విద్యార్థుల కర్తవ్యం అనే నినాదంతో అంబేద్కర్ ఫోటోని చేతపట్టి విద్యార్థులు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మంజు సభకు అధ్యక్షత వహిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి అఖిల్ మాట్లాడుతూ కులం పేరుతో విద్య, ఆస్తి, ప్రాథమిక హక్కులు లేకుండా చేసి, పశువులు కంటే హీనంగా, కట్టు బానిసలుగా దోపిడీ చేసి, దారుణంగా అణచివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సామాజిక తరగతులకు స్వాతంత్ర అనంతరం భారత రాజ్యాంగం అందరికీ విద్యా హక్కు కల్పించింది అన్నారు . ప్రభుత్వ రంగంలో ఉద్యోగ రిజర్వేషన్ కల్పించింది. చట్టం ముందు అందరూ సమానమేనని ప్రాథమిక హక్కులు కల్పించింది. మరల మన రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతోంది. అందుకే రిపబ్లిక్ డే సందర్భంగా మనువాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.రాష్ట్రం హక్కు కేంద్రం లాగేసింది,ప్రాథమిక విద్యను కూడా కేంద్రం తన చేతుల్లోకి తీసుకుంది. ప్రాథమిక విద్యను ముక్కలు చేసేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి వేల ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు మూసేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమయ్యింది. బిజెపి కేంద్ర ప్రభుత్వ నేషనల్ విద్యా విధానంలో భాగమే ఈ కుట్ర కూడా. రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రం ఏకపక్షంగా చేసిన నిర్ణయాలను రాష్ట్రం అమలు చేయడమే ఈ మార్పుల సారాంశం. ఇది పచ్చి రాజ్యాంగ వ్యతిరేక చర్య. రాష్ట్రం హక్కును కేంద్రం లాగేసినా ప్రతిఘటించకపోగా అమలు చేయడం చంద్రబాబు బీజేపీతో కలిసి రాష్ట్రానికి ద్రోహం చేయడమే. పవన్ కూడా భాగమే.

పేదలకు ఉచిత నాణ్యమైన విద్య హుళక్కే

ప్రభుత్వ స్కూల్స్ మూసేసి, ప్రాథమిక, ఉన్నత విద్య ప్రైవేటుపరం చేయడంతో ప్రభుత్వం అందరికీ ఉచిత విద్య చెప్పాలనే రాజ్యాంగ ఆదేశాన్ని నిరాకరించినట్లే. డబ్బున్న వారు ప్రైవేటు చదువులు చదువుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వారికి అందుబాటులో స్కూల్స్, కాలేజీలు ఉండవు. ఉన్న వాటిలో టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉండరు. మౌలిక సదుపాయాలు కూడా ఉండవు. మనువాదులు నేడు సంపన్నులు దళితులు, గిరిజనులు, బీసీలు, మహిళలకు చదువు లేకుండా చేసారు. మరల కేంద్రంలో బీజేపీ రూపంలో గద్దెనెక్కిన మనువాదులు మరల గతంలోకి తీసుకెళుతున్నారు. వాళ్ళతో టీడీపీ, జనసేన జతకలిసాయి. మనమే ప్రభుత్వ విద్యా రంగాన్ని, రాష్ట్రం హక్కులను, లౌకిక ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి. అందులో భాగంగా రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా అంతటా ప్రదర్శనలు జరిపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం. విద్యార్థిని విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దిలీప్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సంజీవ్, గౌతమ్, అరుణ్, కవిత, సుకన్య విద్యార్థులు పాల్గొన్నారు.

వన్ దన్ వికాస్ కేంద్రాల హబ్‌లతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఐటీడీఏ పీవో వి.అభిషేక్

విశాలాంధ్ర - చింతపల్లి : గిరిజన మహిళలు వన్ ధన్ వికాస్ కేంద్రాల (విడివికే హబ్) ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అన్నారు. అన్నవరంలో ఏర్పాటు చేసిన వన్ ధన్ వికాస్ కేంద్రాల హబ్ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో 106 వన్ ధన్ వికాస్ కేంద్రాలు ఉన్నాయని, పివిటిజి ల కోసం 8, ఇతర గిరిజన సామాజిక వర్గాలకు 98 వీడీవీకె లను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా కొన్ని వన్ దన్ వికాస్ కేంద్రాలను అనుసంధానం చేసి11 వీడీవీకే హబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ముందుగా అడ్డాకుల తయారీ వన్ దన్ వికాస్ కేంద్రాల హబ్ ను పాడేరులో ఏర్పాటు చేయడం జరిగిందని, అది విజయవంతంగా జరుగుతోందన్నారు. అదే స్ఫూర్తితో 11 మండలాల్లో వన్ దన్ వికాస్ కేంద్రాల హబ్ లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గిరిజన మహిళలు వన్ దన్ వికాస్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎస్ సహాయ ప్రాజెక్టు అధికారులు వీఎస్ ప్రభాకర్ రావు, ఎం.వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పిడి వి.మురళి, ఐటిడిఏ పరిపాలన అధికారి ఎం. హేమలత,వెలుగు సిబ్బంది వన్ దన్ వికాస్ కేంద్రాల సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిగా డీసీఆర్‌బిహెచ్‌సీ ధనుంజయనాయుడు

విశాలాంధ్ర - పార్వతీపురం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని డిసిఆర్‌బిహెచ్‌సిగా పని చేస్తున్నగుంటెడ్డి ధనుంజయ నాయుడును ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఎంపికచేశారు. ఆదివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ ఐటిడిఎపిఓ అశు తోష్ శ్రీవాత్సవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్ లు పాల్గొన్నారు. ధనుంజయనాయుడును జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర విప్ జగదీశ్వరి

విశాలాంధ్ర - కురుపాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీ స్కిల్ డవలెప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి, శిక్షణ అవకాశాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. సోమవారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వారికి ఆశక్తి గల రంగంలో శిక్షణ ఇచ్చి స్వయంగా ఉపాది పొందేలా ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ కంప్యూటర్ విద్యతో పాటుగా ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం పొందాలని సూచించారు. తాను ఉపాధ్యాయుడి జీవితాన్ని ప్రారంభించిన వ్పటికీ గ్రూప్1 పై ఆశక్తి తో పరీక్షలు వ్రాసి కలెక్టర్ ను అయ్యానని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లా లు నుంచి ఆర్మీ ,ఇతర కేంద్ర బలగాలు ,పోలీసు శాఖ లో చేరేందుకు యువత ఆశక్తి ఎక్కువగా ఉందని అందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. గ్రూప్1,2 పరీక్షలు కు సిద్ధం అయ్యే విద్యార్థులు కు గుమ్మలక్ష్మీపురం వైటిసీ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. మండలం లోని వన్ ధన్ యోజన మహిళలు కు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఐదు రోజుల శిక్షణ పొందిన మహిళలు తో మాట్లాడుతూ ఎంటర్ ప్రెన్యూర్‌లుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అభివృద్ధి చెందాలని అందుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. వారికి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చైతన్య క్రృష్ణ, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్ ,మండల కన్వీనర్ కెవి కొండయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి, మాజీ సర్పంచ్ భారతీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుక

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని రేఖపల్లి వద్ద జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకను మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్, విద్యుత్ ను కనుగొన్న మైఖేల్ ఫారడే, అలాగే జిల్లా ఎలక్ట్రిషన్స్ దైవంగా కొలిచే మోదుకొండమ్మ అమ్మవారు చిత్ర పటాలను పూల మాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి, విద్యుత్ సిబ్బందికి ప్రతీకైనా నీలం జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఇటీవల వడ్డిగూడెం కాలనీకి చెందిన బాబ్జి అనే ఎలక్ట్రిషన్ మృతి చెందగా ఆయనకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు సీనియర్ ఎలక్ట్రీషన్లు మాట్లాడుతూ విద్యుత్తు మన జీవితాలలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది మన ఇళ్లను వెలుగులో ఉంచడానికి, ఎలక్ట్రానిక్ పరికరాలను నడవడానికి, అనేక ఇతర పనులకు ఉపయోగ పడుతుందని, అటువంటి విద్యుత్ వినియోగంలో ఏమైనా అంతరాయం కలిగినా, విద్యుత్ ఉపకరణాలు రిపేర్ కు వచ్చిన వాటిని మనం రిపేర్ చేస్తుంటామని అన్నారు. నేటి ఈ సమాజంలో ఎలక్ట్రిషన్ ఎంతో అవసరం అని, మన ఏరియాలో గోదావరి వరదలు పోలవరం ప్రాజెక్టు వల్ల నూతన కట్టడాలు ఏవి కట్టకపోవడం వల్ల ఎలక్ట్రిషన్ ఉపాధి కోల్పోతున్నారని కొందరు ఎలక్ట్రిషన్ కు ఉపాధి లేక వ్యవసాయ కూలి పనులకు కూడా వెళుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఈ తరుణంలో ఎలక్ట్రిషన్ ని ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యుత్ సిబ్బందికి పనిముట్లు ఇచ్చి ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా గంగరాజు, ముంజపు శివరావు, కడుపు దుర్గారావు, ముత్యాల శంకర్రావు, నాలారపు ప్రకాష్రావు, దుర్గారావు, నరసింహారావు, రమేష్, గాంధీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు వివోఏల (యానిమేటర్స్) బకాయి వేతనాలు చెల్లించాలి

చింతూరు - విశాలాంధ్ర : ఏపీ వెలుగు వివో ఏల యానిమేటర్స్ ఉద్యోగాల సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా చింతూరు డివిజన్ పరిధిలో విఆర్ పురం. కూనవరం. చింతూరు. ఎటపాక. వివో సమస్యలు పరిష్కరించాలని. బకాయి వేతనాలు చెల్లించాలని. ఈనెల 27. 28 తేదీలలో చింతూరు ఐటీడీఏ ముందు సిఐటియూ ఆధ్వర్యంలో సామూహిక దీక్షను సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల నుండి బకాయి వేతనాలు చెల్లించాలని. వివోఏ ల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ల ను రద్దు చేయాలని. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది వివోఏలు పొదుపు సంఘం మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాల పని చేసిన వివో ఏ లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని 2019 నవంబర్ నెలలో సర్కులర్ను జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు కాలపరమితి సర్కులను రద్దు కోసం. ఉద్యోగ భద్రత కోసం. హెచ్ ఆర్. పాలసీ అమలు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం. కల్పించాలని, జండర్ పేరుతో తొలగింపులు ఆపాలని అన్నారు. కూటమి ప్రభుత్వం విఓఎల కాల పరిమితి సర్కులర్ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. సర్కులను రద్దుచేసి వివోఎలా ఉపాధిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. పిఎన్ఎం మండల నాయకులు పట్రా రమేష్. వివోఏ లా నాలుగు మండల నాయకులు. గొర్రె లక్ష్మయ్య. రత్తయ్య. దూలమ్మ. రత్నకుమారి. లీలావతి. దుర్గాదేవి. అనసూయ. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

నూతన అంగన్వాడీ కేంద్రాలకు హెల్పర్ల నియామకం

విశాలాంధ్ర - కొయ్యూరు : కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాలకు నూతనంగా ఎంపికైన హెల్పర్లకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.వి ప్రవీణ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా డప్పులగుంట/ దవడ గొయ్యి అంగన్వాడీ కేంద్రానికి గెమ్మెల రోజా, అలాగే ఇర్లవాడ / బి. కొత్తూరు అంగన్వాడీ కేంద్రానికి రెల్లి మహాలక్ష్మి, అలాగే జోగంపేట అంగన్వాడి కేంద్రానికి వంతల కాంతమ్మ అంగన్వాడి హెల్పర్లుగా ఎంపిక అవడంతో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా పోతురాజు గుమ్మలు/ రాజులపాడు అంగన్వాడీ కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న ఒకే ఒక్క అభ్యర్థి గెమ్మెల లలిత స్థానికేతరాలుగా గుర్తించి, తిరస్కరించినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా తమ రాజులపాడు మారుమూల గ్రామం కావడంతోనే కుల నివాస ధ్రువీకరణ పత్రాలను సకాలంలో చేయించుకోలేకపోయామని, ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో పరిగణలోకి తీసుకొని, ఒకే ఒక్క అభ్యర్థిగా ఉన్న తనను రాజుల పాడు అంగన్వాడీ హెల్పర్ గా నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతినివ్వనున్నట్లు గెమ్మెల లలిత తన ఆవేదన వ్యక్తం చేశారు.

ఉత్తమ అధికారిగా ఎస్పీ కార్యాలయ ఫోటో గ్రాఫర్ హేమసుందర్

విశాలాంధ్ర - పార్వతీపురం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న చప్ప హేమ సుందర్ రావు(పోలీస్ కానిస్టేబుల్)ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఏ .శ్యాం ప్రసాద్ ఎంపిక చేశారు. ఆదివారంనాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, సబ్ కలెక్టర్ ఐటిడిఎపిఓ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లారెవెన్యూఅధికారి కె హేమలత, జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ దిలీప్ కిరణ్ లు పాల్గొన్నారు. హేమ సుందర్ ను జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ ఆర్థిక 3వ త్రైమాసిక ఫలితాలు వెల్లడి

విశాలాంధ్ర - పాడేరు : డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఈరోజు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. డిపాజిట్లు %ఁ% రుణాలు కస్టమర్ డిపాజిట్లు డిసెంబర్ 31, 2023 నాటి రూ. 1,76,481 కోట్ల నుండి డిసెంబర్ 31, 2024 నాటికి రూ. 2,27,316 కోట్లకు పెరిగి 28.8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. రిటైల్ డిపాజిట్లు ఇయర్ ఆన్ ఇయర్ 29.6 శాతం పెరిగి డిసెంబర్ 31, 2023 నాటి రూ. 1,39,431 కోట్ల నుండి డిసెంబర్ 31, 2024 నాటికి రూ. 1,80,752 కోట్లు గా నమోదు చేశాయి. కాసా డిపాజిట్లు వై ఓ వైలో 32.3 శాతం పెరిగి డిసెంబర్ 31, 2023 నాటి రూ. 85,492 కోట్ల నుండి డిసెంబర్ 31, 2024 నాటికి రూ. 1,13,078 కోట్లకు చేరుకున్నాయి.

30న చింతపల్లిలో ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - జీకే వీధి : అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యం లో ఇన్నొబ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారం తో టాటా ఎలక్ట్రానిక్స్. సంస్థ నందు 10 వ తరగతి, ఇంటర్ మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ చదు విన వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు పోలీస్ శాఖ అధికారి ఒక ప్రకటనలో చెప్పారు. 18 సంవత్స రం నుండి 26 సంవత్సరాలు వయస్సు కలిగిన గిరిజన యువతి, యువకులు 30న చింత పల్లిలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత గల గిరిజన యువతి యువకులకు టాటా సంస్థలో ఉద్యోగం కల్పించ బడుతుందనీ అర్హులు అయిన అభ్యర్థులు హాజరు కావాల్సిందిగా కోరారు.

కొత్తపల్లి జలపాతానికి కొత్త హంగులు

విశాలాంధ్ర - జి.మాడుగుల : కొత్తపల్లి జలపాతానికి కొత్త హంగులు సమకూర్చారు. పర్యాటకులను మరింతగా ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. ఆధునీకరణ అనంతరం సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ కొత్తపల్లి జలపాతాన్ని పున ప్రారంభించారు. జలపాతానికి వెళ్లే మార్గంలో టైల్స్ తో మార్గాన్ని నిర్మించారు. గార్డెన్ ఆధునీకరించి సుందరంగా తీర్చిదిద్దారు. కొత్తగా ప్రవేశ మార్గాన్ని నిర్మించారు. వ్యూ పాయింట్ ను నిర్మించారు. రంగురంగుల విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేసి పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. జలపాతం ప్రాంగణానికి రంగులు వేశారు. పర్యాటకులకు వస్త్రాలు మార్చుకునే విధంగా గదులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం. హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - మక్కువ : శంబరలో మూడు రోజులపాటు అంగరంగ వైబవంగా జరగబోయే ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా,గిరిజన దేవతగా పేరు గాంచిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా శంబర గ్రామంలో స్థాయిలో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి సందర్శించి బందోబస్ట్ ఏర్పాట్లు పరిశీలించారు.బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రతీ పాయింట్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. సిరిమాను తిరిగే ప్రాంతాలను, ఆలయం పరిసర ప్రాంతాలు, అలాగే క్యు లైన్లు, బారికేడ్స్ ఏర్పాట్లును, పార్కింగ్ స్తలాలు, ట్రాఫిక్ మోనటరింగ్ తదిర ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఇతర పోలీసు అధికారులు సందర్శించారు. సిరిమాను, పూజారి తరలింపులో ఎటువంటి ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో బందోబస్తు నిర్వహించే అధికారులు, సిబ్బంది విధులు గురించి అడిగి తెలుసుకొని పరిశీలించి అధికార్లుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. షిఫ్ట్ డ్యూటీలకు హాజరయ్యే అధి కారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి దర్శనం కోసం ఆలయం వెనుక భాగం నుండి ఎవ్వరినీ, ఎట్టి పరిస్థితుల్లోను అనుమ తించవద్దని జిల్లా ఎస్పీ గారు అధికా రులను ఆదేశించారు. ప్రదానంగా సిరిమాను చూసేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు ఓడిస్సా రాష్ట్రాల నుండి బక్తులు వచ్చే ఆస్కారం ఉన్నందున, బక్తులు తాకిడి ఎక్కువ అయ్యే సమయంలో బందోబస్ట్ ను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే సిరిమాను తిరిగే రూట్ మొత్తంను తిరిగి పరిశీలించి ఎటువంటి అవాంచనీయ సంగ టనలు జరగకుండా అదేసమయంలో బక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సిరిమాను జాతరను నడిపించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అదనపు ఎస్పీ డా ఓ.దిలీప్ కిరణ్ గారు,పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన,ఏఆర్ డీ ఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సిఐ రంగనాధం, సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్‌కు రాజకీయ గ్రహణం.. ఎమ్మెల్యే కోర్టులో భారత్ గ్యాస్ బాలు

గ్యాస్ వినియోగదారులకు తప్పని ఇక్కట్లు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ లోని వినియోగదారులకు ఆది నుంచి ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి.గతంలో ముగ్గురు స్నేహితులు భారత్ గ్యాస్ ఏజెన్సీ ని చేజిక్కించుకున్నారు.ఈ ఏజెన్సీ రిజర్వ్ (ఎస్సీ) కావడంతో ముగ్గురు స్నేహితులలో ఒకరి పేరున ఏజెన్సీ దక్కించుకొని వ్యాపారం ప్రారంభించారు. తర్వాత కాలంలో ముగ్గురిలో పొంతన లేక పోవడంతో ఇద్దరు భాగస్వాములు విడిపోయారన్న విషయం పట్టణవాసులకు తెలిసిందే. అయితే ఏజెన్సీ పొందిన వ్యక్తి ఇటీవల పట్టణానికి చెందిన తెలుగు తమ్ముడితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వినికిడి.ఈ తెలుగు తమ్ముడు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యాపారం సాగిస్తున్న సమయంలో ఏజెన్సీదారుడు తెలుగు తమ్ముడు పై తగాదాలు పడి ఏజెన్సీ ని తిరిగి నాకు అప్పగించాలని డిమాండ్ చేయడంతో వీరిరువురి మధ్య కూడా మనస్పర్ధలు చోటుచేసుకున్నాయన్న సమాచారం పట్టణంలో గట్టిగా వినిపిస్తుంది.ఈ విషయం స్థానిక శాసనసభ్యులు దృష్టికి తెలుగు తమ్ముడు తీసుకువెళ్లడంతో దావోస్ పర్యటనకి వెళ్ళిన శాసనసభ్యులు వచ్చిన అనంతరం ఈ సమస్యకు పరిష్కారం చేయనున్నట్లు తెలియ వచ్చింది. భారత్ గ్యాస్ ఏజెన్సీలో 2009వ సంవత్సరం నుంచి నేటి వరకు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందనీ వినియోగదారులు వాపోతున్నారు.గ్యాస్ కొరకు నెల రోజుల నుండి ఇండెంట్ పెట్టుకున్నప్పటికీ గ్యాస్ బండ్లను సంబంధిత యజమానులు డెలివరీ చేయకపోవడంతో సోమవారం ఈ విషయం బయటికి పొక్కడంతో వినియోగదారులు భారత్ గ్యాస్ ఆఫీసుకి చేరుకొని తమ గోడును వెల్లపుచ్చుకునేందుకువచ్చినప్పటికీ గ్యాస్ ఆఫీసుకి తాళం వేసి ఉండడంతో వారు అసహనానికి గురి అయ్యారు. ఏది ఏమైనా స్థానిక శాసనసభ్యులు, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు ఏ విధంగా ఈ విషయంపై స్పందించి గ్యాస్ వినియోగదారులకు న్యాయం చేకూరుస్తారో వేచి చూద్దాం.

సామాన్యుల నెత్తిన మద్యంపై మధ్యంతర భారం

విశాలాంధ్ర - రంపచోడవరం : గత వైసిపీ ప్రభుత్వ మద్యం పాలసీ ని తప్పు బడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు టిడిపి ప్రభుత్వం చేపట్టిన సరికొత్త మద్యం పాలసీ పాత సీసాలో కొత్త సరుకు అన్న చందంగా మారింది. తొలిత అన్ని రకాల మద్యం పై ధరల నియంత్రణను చేపట్టి నాణ్యమైన మద్యం ను సామాన్యులకు అందుబాటులోకి తేవటం ఉమ్మడి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన మద్యం పాలసీ విధి విధానాల్లో మద్యం ప్రియులకు తాగకుండానే కిక్కేస్తుంది అంటే అతిశయోక్తి కాదు. అధికారంలోకి వస్తూనే ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం వైసిపీ ప్రభుత్వం లో ఉన్న బూమ్ బూమ్ లు పోక పోగా మద్యాన్ని మరింత ప్రియం చేస్తూ సామాన్యులకు అందని ద్రాక్షలా మార్చిందంటే అందరికీ తెలిసిన సీక్రెట్ . మద్యం వ్యాపారులకు ప్రభుత్వం ముందు ప్రకటించిన లాభాల శాతం ను తగ్గించి ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నష్టాలు నుంచి గట్టేకెందుకు సదరు వ్యాపారులు కొత్త పుంతలు తొక్కేలా చేసింది. సర్కార్ కొత్త పాలసీ విధానం తెస్తూనే రాజకీయ నాయకులు ప్రమేయం సంభంధిత శాఖల అధికారుల జోక్యం లేకుండా చేస్తూ తొలుత టిడిపి నేత గట్టి హెచ్చరికలు చేసిన విషయం విధితమే. ప్రభుత్వం ప్రకటించిన మద్యం ధరలకు నయా పైసా అదనం కాకుండా ప్రభుత్వం కు మచ్చ రాకుండా ఎటువంటి అవకతవకలు కు చోటు లేకుండా మద్యం విధానం ఉంటుందంటూ అధినేత ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మన్యంలో సిండి కెట్లు నష్టాలను చవిచూస్తుండగా దాన్ని సరిచేసుకోవటానికి కొత్త పుంతలు తొక్కేలా చేసింది ప్రభుత్వం. రాష్ట్రంలో మూడు నెలల క్రితం మద్యం షాపులు నిర్వహణకు లాటరీ విధానం లో షాపుల కేటాయింపు జరగగా మద్యం అమ్మకాల్లో ఒక్కో రకం పై 9,35 శాతం లాభాలు దుకాణం దార్లకు ఇస్తుండగా గణనీయమైన నష్టాలను వ్యాపారులు చవిచూడటం జరిగింది. ఈ విషయం ఆ నోటా ఆ నోటా ప్రభుత్వ పెద్దలు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లగా లాభాలను ప్రభుత్వం 9.35నుంచి 13శాతానికి పెంచింది. అయినా మన్యంలో నష్టాలను చవి చూస్తున్న సదరు మద్యం షాప్ దారులు అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను సైతం భే ఖాతరు చేస్తూ మన్యంలో రాజకీయ పోలీస్ ప్రోహిబిషన్ అధికారులతో జరిపిన మంతనాలు ఒక్కొక్కటిగా ఒక కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. దీని ద్వారా ప్రతి క్వార్టర్ పై షాపు వాళ్ళు రూ. పది అదనంగా వసూల్ చేస్తుండగా షాప్ ద్వారా అమ్మకాలు జరిపే బెల్ట్ షాప్ దారులు నుంచి మరో పది వసూళ్లు బెల్ట్ షాపులకు అనుమతులు ఇచ్చే సంభంధిత అధికారులకు అధిక మొత్తంలో నెల వారీ మామూళ్లు ఇచ్చేందుకు ఒక ఒప్పందానికి వచ్చినట్లు సమాచారం. దీని ద్వారా ప్రతి క్వార్టర్ కొనుగోలుపై సామాన్యులకు రూ. 30నుంచి రూ. 50 అదనపు భారం పడుతుంది. ఈ తాజా ఒడంబడిక తో మద్యం సామాన్యులకు మరింత ప్రియంగా మారనుంది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం పై మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఏ స్థాయిలో చెల్లించుకొనే ముడు పులు ఆ స్థాయిలో చెల్లించుకుంటుండగా మన్యం లోని రంపచోడవరం డివిజన్ కేంద్రంలో జరిగే ఆదివారం సంత కు అసంఖ్యా కంగా జనం తరలి వస్తారు. మద్యం షాపు తో పాటు పాన్ షాపుల్లో కూడా మద్యం అమ్మకాలు నిర్విరామం గా జరగటం విశేషం.

మన్యంలో మద్యం దుకాణాలన్నీ ఒకే సిండికేట్ జరగటం వ్యాపారన్ని గుట్టుచప్పుడు కాకుండా ఎవ్వరికిచ్చే ఆమ్యా మ్యాలు వారికి ఇచ్చుకుంటూ వ్యాపారాలు చక్కబెట్టు కుంటున్నారు. మద్యం అమ్మకాలు లేక ప్రభుత్వానికి నెలవారీ చెల్లించే సొమ్మును సైతం కూడ పెట్టలేని పరిస్థితుల్లో దుకాణం దారులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇటుచూసిన వది కిలోమీటర్లు దాటి సర్కారు షాపులకు వెళ్లలేని స్థితిలో జనం నాటు సారా, తాటి కల్లు తాగి మత్తును కొని తెచ్చు కుంటున్నారు. మందు బాబులు అధిక ధరలతో బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త మద్యం పాలసీ అబాసుపాలు అయిందనటానికి ఇంతకంటే ఏం కావాలని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

చందాలు వేసుకొని రహదారి నిర్మాణం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ అన్నవరం మెట్ట వీధి పీవీటిజీ గ్రామానికి రహదారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి లేకపోవడంతో పీఎం జన్‌మన్ ఇళ్ల ప్రభుత్వం మంజూరు చేసినప్పటికి అవి నిర్మించుకోవడం చాలా కష్టంతో కూడుకొందని ఇసుక సిమెంటు తీసుకెళ్లడానికి అష్టకష్టాలు పడుతున్నామని రహదారి లేకపోవడం పెద్ద సమస్యగా తయారైందని అందుకే సొంతంగా గ్రామస్తులు అందరూ కలిసి 6 కుటుంబాల వారు ప్రతి కుటు ంబం నుంచి 20 వేల రూపాయలు చందాలు వేసుకొని మొత్తం 80 వేల రూపాయలతో తాత్కా లికంగా రహదారి నిర్మించుకుంటున్నట్లు వారు తెలి పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా రహదారి నిర్మించాలని వారు కోరుతున్నారు.